01ATP11F_01ATP11F.qxd 11-03-2024 PM 11:34 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 12 మార్చి 2024 పేజీలు : 04


# షర్మిల, రఘువీరారెడ్డి బరిలో లేనట్లేనా..?

- ఏపిలో వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు
- అభ్యర్థుల ఎంపికలో షర్మిలరెడ్డి బిజీ బిజీ
- 14, 15 తేదీల్లో వామపక్షాలతో చర్చలకు సన్నాహాలు





**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ వైఎస్.షర్మిలరెడ్డి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికకు సన్నాహాలు చేస్తోంది. గత కొద్ది రోజులుగా తమకు టికెట్ కావాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో వేర్వేరుగా మాట్లాడినట్లు సమాచారం. అభ్యర్థులు అభ్యర్థుళతో ముఖాముఖిగా మాట్లాడి తీసుకున్న సమాచారంతోపాటు ఆదివారం రోజు అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులాలతో వేర్వేరుగా ఫోన్‌లో వైఎస్.షర్మిలరెడ్డి సంప్రదించి ఏ నియోజకవర్గానికి ఏ అభ్యర్థి అయితే బాగుంటుంది వారి బాలా బలాలు, ఆర్థిక పరిస్థితులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పిసిసి అధ్యక్షులు షర్మిల కొన్ని పేర్లు చె ప్పి వీరైతే ఎలా ఉంటుందని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చిన సమాచారంతో ఇప్పటికి ఉన్న పరిస్థితుల ప్రకారం ఏ స్థానానికి ఎవరైతే బాగుంటుందనేది ప్రాథమికంగా ఒక జాబితాను షర్మిల తయారు చేసుకుందని తెలుస్తోంది. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కాంగ్రెస్ హవాలో తమదైన శైలిలో పనిచేసిన నేతలు, మాజీ ఎంపిలు, మాజీ మంత్రులు, మాజీ రాజ్య సభ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో ఇప్పటికీ ఉన్నారు. రాబోయే ఎ న్నికల్లో అభ్యర్థుల ఎంపిక సంబంధించి వైఎస్ షరిర్మల ప్రత్యేకంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోను, అభ్యర్థుల తోనూ మాట్లాడింది కానీ ఆయా జిల్లాలో సీనియర్ నేతలు అభిప్రాయాన్ని ఇప్పటికీ ఇప్పటి వరకు తీసుకోలేదని రాబోయే రోజుల్లో తీసుకుంటుందా లేదా అన్నది తెలియటం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా ఉమ్మడి అనంతపురం జిల్లాకి సంబంధించి మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి శైలజానాథ్ సింగనమల స్థానం నుంచి బరిలో దిగే అవకాశ్ణ ఉంది. మాజీ ఎమ్మెల్యేంసుధాకర్ మడకశిర ఎస్సీ నియోజకవర్గం నుంచి బరిలో దిగనున్నారు. పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి రాబోయే ఎన్నికల్లో బరిలో దిగేందుకు ఆసక్తి కనపరచడం లేదని కాంగ్రెస్ వర్గాల ద్వారా సమాచారం. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం ను ంచి రఘువీరారెడ్డి పోటీ చేయాలని ఆ ప్రాంత కాంగ్రెస్ అభిమానులు, నాయకులు గత క ఒన్ని నెలలుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. వయస్సు దృష్టా య ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసేందుదకు రవిరెడ్డి ఆసక్తి చూపలేదని సమాచారం. ఇదేవిధంగా పసిసి చీఫ్‌గా ఉన్న వైఎస్ షర్మిలరెడ్డి రాష్ట్రంలో ఏ స్థానం నుంచి పోటీ చేస్తారనేది కూడా సస్పెన్స్‌గా ఉంది. అసలు షర్మిల పోటీ చేస్తారా లేదా అన్నది కూడా మనసులో మాట కూడా బయటికి రావడం లేదని కాంగ్రెస్ ముఖ్య నేతలు కూడా అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. తాజా సమాచారం బట్టి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో స్టార్ కాంపైనర్‌లు పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి, రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఆంధ్ర ప్రదేశ్‌కు సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నందున ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఇతర నేతలు సహకారం తీసుకొని కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ముఖ్యులు ఉన్నట్లు సమాచారం. ఇండియా కూటమిలో వామపక్షాలు కూడా ఉన్నందున సిపిఐ, సిపిఎం నేతలతో ఈ నెల 18తేదీలోగా రెండు విడుతలుగా సమావేశాలు జరపాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇప్పటికే ఎంపి అభ్యర్థుల సంబంధజంచి ఒక ప్రతిపాదన మాజీ రాజ్య సభ సభ్యులు మధుసూధన్ మిశ్రా ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీకి పంపినట్లు, ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారని, ఆ కమిటీ కూడా అన్ని పరిశీలించి కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి నివేదిస్తుందని సమాచారం. ఎంపి అభ్యర్థులతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఢిల్లీ సా థయిలోనే ఫైనల్ కావాలసి వస్తుంది. ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రయత్నాలు ఎవరికి లాభం ఎవరికి నష్టం అన్నది పక్కన పెడితే రాష్ట్రంలో కాంగ్రెస్ బలం అవుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# నందమూరి కుటుంబాన్ని ఆదరించిన జిల్లా అనంతపురం

❖ టిడిపి, జనసేన, బిజెపి కూటమిని చూసి జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

❖ ప్రతి నియోజకవర్గంలో టిడిపి వారిపై వెయ్యి దొంగ కేసులు ❖ తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో**

నందమూరి కుటుంబాన్ని ఆదరించిన జిల్లా అనంతపురం అని జిల్లా వాసుల పట్ల టిడిపికి విడదీయరాని బంధం నెలకొందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం గన్నెవారిపల్లి శివారులో సోమవారం జె.సి సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంఖారావం సభకు నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. మంచి చేస్తే గుండెల్లో పెట్టుకుంటారని జగన్ లాగా తప్పు చేస్తే శిక్షిస్తారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిని చూసి జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. క్విడ్‌ప్రో కేసుల్లో జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినా ప్రభుత్వ ఉద్యోగాల ఊసేలేదన్నారు. రెండు నెలల్లో ఎన్నికలు వస్తాయని గ్రూప్-2 నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అది ఎలాగో నిర్వహించలేదన్నారు. రెండు నెలల తరువాత తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఏపి ఐపిఎల్ టీంకు కోడికత్తి వారియర్స్ అని పేరు పెడతామన్నారు. మంత్రి అమర్‌నాథ్‌ను ఉద్దేశించి కోడిగుడ్డు మంత్రి వల్ల పరిశ్రమలు తరలివెళ్లాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్, ఆర్టీసి, చెత్త పన్ను, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. ముస్లింల్లో వున్న మౌజాన్లకు గౌరవవేతనం పునరుద్దరిస్తామన్నారు. చంద్రబాబునాయుడు బిసిలకు డిక్లరేషన్ చేశారని వారికి 10 శాతం రాజ్యాంగ పదవుల్లో అదనంగా రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. బిసిలకు పర్మినెంట్ క్యాస్ట్ సర్టిఫికెట్ మంజూరు చేస్తామన్నారు. అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమ తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించామన్నారు. తాము అధికారం చేపట్టిన తరువాత పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అధికారులు, వైకాపా కార్యకర్తలు తమ పార్టీలోని వారిని ఇబ్బంది పెట్టిన వారి పేర్లు ఎర్ర బుక్కులో వ్రాసుకున్నానని వారిందరికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. తమ కుటుంబం నిప్పులాంటిదని చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 52 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టారన్నారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్ శాశ్వతంగా జైలులో వుండేవారని తమకు అటువంటి ఆలోచన లేదన్నారు. జగన్ పాదయాత్ర చేస్తున్నప్పుడు జెడ్‌ప్లస్ క్యాటగిరి సెక్యూరిటీని ఏర్పాటు చేశామన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీలో చక్కగా పనిచేస్తున్న టిడిపి కార్యకర్తలకు సూపర్ సిక్స్ పథకాల కిట్లను, ప్రశంసాపత్రాలను నారా లోకేష్ అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, టిసి వరుణ్, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి పవన్‌కుమార్‌రెడ్డి, టిడిపి, జనసేన తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లు జె.సి అశ్మిత్‌రెడ్డి, కదిరి శ్రీకాంత్‌రెడ్డి, పెద్దఎత్తున టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపండి

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**




స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తి, మార్చి 11, ప్రభాతవార్త**

స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశం మందిరం నందు కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్‌ఓకొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్‌లతో కలసి 165 అర్జీలను స్వీకరించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 13వ తేదీలోపు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను పూర్తి చేసి మండల ప్రత్యేక అధికారులు స్థానిక ఎమ్మెల్యేల అనుమతితో పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. 40 రైతుభరోసా కేంద్రాలు, 42 సచివాలయాలు, 12 హెల్త్ క్లినిక్‌లు, మొత్తం 94 భవనాలను వెంటనే ప్రారంభించాలని, లేకుంటే వాటిని స్వాధీన పరచుకోవాలని సూచించారు. ఎన్నికల క్లైమ్‌లు రేపటిలోపు పూర్తి చేయాలని, ధర్మవరం డివిజన్‌లో అధికసంఖ్యలో క్లైమ్‌లు ఉన్నాయన్నారు. ఎంపిడిఓలు మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన వినతులను ఎండార్స్‌మెంట్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణానాయక్, హౌసింగ్ పిడి వెంకటనారాయణ, ధర్మవరం ఆర్‌డిఓ వెంకటశివ సాయి రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి పద్మావతి, సర్వే అండ్ ల్యాండ్‌రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లాఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ ప్రతినిధి లక్ష్మికుఆమరి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, వ్యవసాయాధికారి సుబ్బారావు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి నిర్మల, సిపిఓ విజయ్‌కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొలిక్కిరాని టిడిపితో బిజెపి సీట్ల పంచాయితీ

- వాళ్లకు వద్దు.. వీళ్లకు వద్దు అని ఫిర్యాదుల పరంపర - మార్చి 14, 15 తేదీల్లో ఫైనల్‌గా ఖరారయ్యే అవకాశం

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి భారతీయ జనతా పార్టీతో ఎట్టకేలకు పొత్తు ఖరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మూడు పార్టీలు ఏఏ స్థానాలు భారతీయ జనతాపార్టీకి వదలాలి, ఆయా స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్న విషయం సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు వైజయంతి పాండెలు బిజెపి తరుపున సోమవారం విజయవాడకు వచ్చి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసం ఉన్న ఉండవల్లికి వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నాయకులతో కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాలోచనలు చేశారు. టిడిపి, జనసేనతో బిజెపి నేతలు చేసిన చర్చలు ఒక మేర సత్ఫలితాలు ఇచ్చినా పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని సమాచారం. మంగళవారం కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాండె విజయవాడలోనే ఉండి ఆంధ్రప్రదేశ్ బిజెపి నాయకులతోనూ అభ్యర్థులతోనూ పూర్తిస్థాయిలో సమాలోచనలు చేయనున్నట్లు అందులో భాగంగా టిడిపి, జనసేన అభిప్రాయాలను కూడా వారికి చెప్పనున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల 14వ తేదిన బిజెపి పార్లమెంటరీ కమిటీ సమావేశం ఉందని ఆ సమావేశంలోనే బిజెపి తరుపున ఏఏ లోక్ సభ, ఏఏ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో దింపా లన్నది ఖరారవుతుందని పార్లమెంటరీ కమిటీ సమావేశం జరగకముందే ఏదీ ఖరారయ్యే కాదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో కొందరిలో సంతోషం ఉన్నా, కొందరిలో ఇబ్బందిపడేవారు కూడా ఉన్నారు. తమ సీట్లకు ఎసరు పెడతారేమోనని తెలుగుదేశం నాయకుల్లో అంతర్మధనం కొనసాగుతోంది. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రస్తుతం బిజెపిలో ఉన్న రాష్ట్ర నాయకులకు టికెట్లు ఇవ్వవద్దని కొందరు బిజెపి నాయ కులు పార్టీ అధిష్టాన వర్గానికి గతంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సీఎం రమేష్, సుజనా చౌదరి లాంటి ముఖ్య నేతలకు టికెట్లు ఇవ్వవద్దని అప్పట్లో పార్టీలో మొదటి నుంచి ఉన్న కొందరు బిజెపి నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. సోమవారం విజయ వాడలో అంతర్గతంగా జరిగిన చర్చల్లో సోము వీర్రాజు, జెవిఎల్, సూర్యనారాయణరాజు లాంటి బిజెపి ముఖ్య నాయకులకు ప్రస్తుతం టికెట్లు ఇవ్వవద్దని వారికి గతంలో వైసీపీ వారితో సంబంధాలు ఉన్నాయని కొందరు టిడిపి నేతలు బిజెపి ముఖ్యులకు ఫిర్యాదులు చేసినట్లు తాజా సమాచారం. టిడిపి వారితో సంబంధాలు ఉన్న వారికి టికెట్లు ఇవ్వావద్దని కొందరు, వైసీపీకి అనుకలంగా వ్యవహరించిన వారికి టికెట్లు ఇ వ్వావద్దని ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో కూడా బలపడాలంటే పార్టీ కోసం మొదటి నుంచి శ్రమించిన వారికే టికెట్లు ఇవ్వాలని కూడా బిజెపి, విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థలు పార్టీ ముఖ్యులకు దృష్టికి తీసుకుపోవడంతో స్థానాలు కుదిరినా, వాటితోపాటు అభ్యర్థుల ఎంపిక మరికొంత జాప్యం జరిగే అవకాశం కనిపిస్తోంది. టిడిపి, జనసేన కూటమితో పొత్తులో భాగంగా ఆరు ఎంపి, ఆరు ఎమ్మెల్యే స్థానాలు బిజెపికి కేటాయించేందుకు అంగీకారం కుదిరింది. చర్చలు సీట్ల సర్దుబాటు రాబోయే రోజుల్లో సానుకూలమయ్యేందుకు ఒకటి రెండు స్థానాలు జనసేన తరుపున కూడా బిజెపికి ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా రాజమండ్రి, ఏలూరు, అనకాపల్లి, అరకు, రాజంపేట, హిందూపురం, తిరుపతి ఎంపి స్థానాలను బిజెపి అడుగుతున్నట్లు తెలుస్తోంది. రాయలసీమలో ఎమ్మెల్యే స్థానాల విషయానికి వస్తే శ్రీకాళహస్తి, జమ్మల మడుగు, ధర్మవరం, కదిరి, మదనపల్లి స్థానాలను బిజెపి అడుగుతున్నట్లు తెలియవచ్చింది. ఇందులో కొన్ని స్థానాలపై, కొందరి అభ్యర్థుల విషయంలో చర్చలు కొలిక్కి రాలేదని తెలియవచ్చింది. మంగళవారం కూడా చర్చలు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఇటు బిజెపిలోనూ, టిడిపిలోనూ స్థానాల కేటాయింపుపై చర్చనీయాంశంగా మారింది.

# ఉరవకొండకే తలమానికం గవిమఠ సంస్థానం..!

-సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న మఠం

-14 నుంచి చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు

-19న 'మహా రథోత్సవం' 20న లంకాదహనం






గవి సిద్దేశ్వరస్వామి మూలవిరాట్



పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి



మఠం తొలి పీఠాధిపతి కరిబసవ రాజేంద్ర మహాస్వామి జీవసమాధి

**ఉరవకొండ, మార్చి 11 ప్రభాతవార్త**

ఉరవకొండకే తలమానికంగా నిలుస్తున్న తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన పట్టణంలోని గవిమఠ సంస్థానం బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. మఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ పంచమి ఈనెల 14వ తేదీ గురువారం నుంచి ప్రారంభమై 21వ తేదీ గురువారం వరకు జరుగనున్నాయి. మఠం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్రమహాస్వామి, ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ పర్యవేక్షణలో సాంప్రదాయ పద్ధతి ప్రకారం బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.

**బ్రహ్మోత్సవాల వివరాలు:**

వీరశైవ ఆగమశాస్త్రం ప్రకారం 14న పాల్గుణ శుద్ధ పంచమి గురువారం రాత్రి జరిగే కంకణధారముతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుండగా 15న శుక్రవారం షష్టి రాత్రి నాగాభరణ ఉత్సవం, 16న సప్తమి శనివారం రాత్రి నెమలి వాహనోత్సవం, 17న అష్టమి ఆదివారం ఉదయం పీఠాధిపతులు చెన్నబసవరాజేంద్ర మహాస్వామివారి అడ్డపల్లకీ ఉత్సవం వడ్డేర్ల సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగనుంది. అదేరోజు రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగనుంది. 18న నవమి సోమవారం మధ్యాన్నం 1 గంటకు మహాగణారాధన, రాత్రి బసవేశ్వర వాహనోత్సవం జరుగనుంది. మార్చి 19న దశమి మంగళవారం సాయంత్రం 4:35 గంటలకు చంద్రమౌళీశ్వరుడి మహా రథోత్సవం జరుగుతుంది. 20న ఏకాదశి బుధవారం రాత్రి 7:30 గంటలకు లంకాదహనం జరుగనుండగా 21న ద్వాదశి గురువారం వారం రాత్రి అశ్వవాహనోత్సవం అనంతరం వసంతోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. కాగా రథోత్సవం రోజు సాయంత్రం 6.30 గంటల నుండి 8 గంటల వరకు భక్తి ప్రవచనములు ధార్మిక, ఆధ్యాత్మిక ప్రభోదన కార్యక్రమాలు, 'అమ్మ తొలిదైవం' సామాజిక సాంస్కృతిక స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్ పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. 20న లంకా దహనం రోజు సాయంత్రం కనకదాసు కురుబ సంఘంచే గురువయ్యలకు పాలు తాపు కార్యక్రమం జరుగనుంది. రాత్రి 9 గంటలకు సరస్వతి నాట్య కళా మండలిచే నవరత్నములు నాటకం ప్రదర్శించబడనుంది.

ముస్తాబవుతున్న బ్రహ్మరథం



**గవిమఠ సంస్థానం విశిష్ట చరిత్ర :**

గవిమఠ సంస్థానానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. శైవ మత ప్రచారం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ గవిమఠంను కరిబసవ రాజేంద్ర స్వామి ప్రారంభించినట్లు తెలుస్తోంది. మఠం దినదినాభివృద్ధి చెందుతూ గవిమఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహా రథోత్సవం నిర్వహణ క్రీ.శ. 1814లో ప్రారంభమైంది. 1823 మధ్యకాలంలో మైసూరు మహారాజుకు అన్నం చూస్తే పురుగుల మాదిరిగా కనిపించే విధంగా బాధపడేవారని తీవ్ర మనోచింతనతో ఉన్న ఆయనను కరిబసవ రాజేంద్ర మహాస్వామి వారు ఆ చింతనను దూరం చేయడంతో మైసూరు మహరాజు స్వయంగా స్వామి వారి కాలికి గండపెండేరం తొడిగి సత్కరించారు. మొలకాల్మూరు సమీపంలో బుడ్డనహళ్లి గ్రామాన్ని జాగీరుగా ఇచ్చి 30 మనువుల వెండితోపాటు ఒక గజరాజును దాని పోషనార్థం 30 ఎకరాల మాన్యాన్ని అందజేశారు. ఈనేపథ్యంలో కరిబసవస్వామి వారు శైవ మత ప్రచారంలో దేశ సంచారం చేస్తూ వివిధ ప్రాంతాల్లో దాదాపు 770 వరకు ఆంధ్ర, కర్నాటక ప్రాంతాల్లో శాఖా మఠాలను నెలకొల్పారు. వాటి నిర్వహణకు మాన్యాలు సేకరించారు. ఈ క్రమంలో గవిమఠం అన్ని హంగులతో విరాసిల్లుతుండగా ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రికి స్థలాన్ని దానంగా అందచేశారు. మఠం ఆవరణలోని స్థలాలను వినియోగించుకుంటూ జీవనోపాధి ఏర్పాటు చేసుకొని పలువురు ప్రజలు జీవిస్తున్నారు. 1982లో రథోత్సవం అనంతరం లంకా దహనం రోజు ప్రమాదంలో పురాతన అపురూపమైన రథం దగ్ధమైంది. ఆ తరువాత నూతన రథం తయారికి అవాంతరాలు, నిధుల సమస్యలు ఎదురైనా ఎట్టకేలకు ప్రస్తుత పీఠాధిపతుల కృషితో నిర్మాణం పూర్తి చేసుకుని నూతన రథం తయారు కావడంతో ప్రతి యేడాది బ్రహ్మోత్సవాలు తిరిగి నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి.

**భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ చర్యలు:**

బ్రహ్మోత్సవాలు జరిగే వారం రోజులు ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక ప్రాంతాలనుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని గవిమఠ సంస్థానం దేవాదాయ, ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ తెలిపారు. ఇప్పటికే మఠం ఆవరణాన్ని శుభ్రం చేయించి చలువ పందిళ్లు వేయించామని తెలిపారు. భక్తులకు నీడ, తాగునీటి వసతి సౌకర్యాలు ఏర్పాటవుతున్నాయన్నారు. బ్రహ్మరథోత్సవం రోజూ పెద్దఎత్తున భక్తులు తరలిరానుండటంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్, అగ్నిమాపక, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు చేపడుతున్నామని వివరించారు.

చైర్మన్ చాంబర్‌లో కాదు..

## కౌన్సిల్‌లో నిర్ణయాలు జరగాలి

❖ టిడిపి కౌన్సిలర్ల అభ్యంతరం

❖ అధికారుల నిర్లక్ష్యంపై వైస్‌చైర్మన్ ఆవేదన



అజెండాపై నిలదీస్తున్న రమేష్



మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి

**హిందూపురం, మార్చి 11 ప్రభాతవార్త**

పట్టణంలో చేయాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర నిర్ణయాలు జరగాల్సింది మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలోనే కానీ చైర్‌పర్సన్ చాంబర్‌లో కాదని కౌన్సిల్ టిడిపి విపక్ష నేత రమేష్‌కుమార్, అదే పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం స్థానిక కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. అజెండాలో ఒకటో అంశంపై రమేష్, తదితరులు మాట్లాడుతూ పట్టణంలో కీలకమైన కోట్లాది రూపాయల విలువైన బస్టాండ్ ప్రాంతంలో కొంత స్థలాన్ని అధికారపార్టీకి చెందిన కొందరు మారు పేర్లతో అజెండాలో అజెండాలో అంశాన్ని ప్రవేశపెట్టి టాయిలెట్స్ నిర్మిస్తామని చెబుతూ మభ్య పెడుతున్నారన్నారు. ఇదే అంశంపై గత కౌన్సిల్‌లో ప్రస్తుత కౌన్సిల్‌లో కూడా డీసెంట్ నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. ఇదే ప్రదేశంలో మార్కెట్ వ్యాపారుల కోసం 18 షెడ్లకు అనుమతి ఇవ్వగా 24 వేశారని బహిరంగ వేలం వేయకుండా ఎలా కేటాయిస్తారని నిలదీశారు. మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టేలా అధికారపార్టీ చేస్తున్న యత్నాలు టిడిపి ఖండిస్తుందన్నారు. మున్సిపాలిటీ పారిశుద్ధ్యం అధ్వాన్నంగా వుందని నీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్, తదితరులు కోరారు. వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ తన వార్డులో విద్యుత్ స్తంభాలు కావాలని ఏడాదిగా చెబుతున్నప్పటికి ఇంతవరకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మోటర్ చెడిపోవడంతో నూతనంగా ఏర్పాటు చేయడానికి గత కౌన్సిల్‌లోనే తాను చర్చించగా చర్యలు తీసుకుంటామన్న ఇంజనీరింగ్ అధికారులు ఇంతవరకు స్పందించలేదన్నారు. సమావేశంలో అధికారపార్టీకి చెందిన కౌన్సిలర్లే సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం కొసమెరుపు. ఈ సమావేశంలో కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## శయనోత్సవంతో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు



వసంతోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, శయనోత్సవం

**లేపాక్షి, మార్చి 11 ప్రభాతవార్త**

లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు సోమవారం శయనోత్సవంతో ముగిశాయి. ఉదయం అర్చకులు దుర్గాదేవి, వీరభద్రస్వామికి ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు, వసంతోత్సవం, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. శివపార్వతులకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ. నరసింహమూర్తి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పావగడ, మార్చి 11 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని కదిరేపల్లి గ్రామంలో 16.5 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని 13.9 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ ప్రారంభించారు. దొడ్డేనల్లి గ్రామంలో 13.9 లక్షల వ్యయంతోనిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. వదనకల్లులోని శ్రీక్షేత్రతిప్పే రుద్ర స్వామి దేవస్థాన సమీపంలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సముదాయ భవనాన్ని ప్రారంభించారు. వైఎస్ హొసకోటెలోని వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప, శంకర్‌రెడ్డి, ఆర్‌ఎంసి మాజీ అధ్యక్షులు మారెప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

**చిలమత్తూరు, మార్చి 11 ప్రభాతవార్త**

మండలంలోని టేకులోడు క్రాస్‌లోని గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై.శ్యాంభూపాల్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపులు వున్నాయని వీటిలో ఎంపిసి గ్రూపులో 60 సీట్లు, వైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపుల్లో 40 సీట్లు వుంటాయన్నారు. బైపిసిలో చదివే 40 మంది విద్యార్థినిలకు నీట్ కోచింగ్ వుంటుందన్నారు. ప్రవేశానికి ఈ నెల 31వతేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2023-24 సంవత్సరం 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలు అర్హులన్నారు. బిసి రెసిడెన్సియల్ స్కూల్స్‌లో చదివిన విద్యార్థినిలకు 75 శాతం వెయిటేజ్ వుంటుందని, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇతర జెడ్‌పిహెచ్‌ఎస్, ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిన వారికి 25 శాతం కేటాయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం లక్ష రూపాయలకు మించకూడదన్నారు. ఆన్‌లైన్ రుసులు 250 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**మడకశిర మార్చి 11 ప్రభాతవార్త**

ఈ నెల 16వ తేది శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మడకశిర జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కక్షిదారులు మరియు రాజీ పడదగు కేసులు ఉన్నవారు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

## వైభవంగా హెంజేరు సిద్ధేశ్వర స్వామి సిడిమాను ఉత్సవం



సిడిమాను దృశ్యం

**అమరాపురం,మార్చి 11,ప్రభాతవార్త**

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సిడిమాను ఉత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సిద్ధేశ్వర స్వామి ఉత్సవ మూర్తిని మేళతాళాలతో దేవాలయ ప్రాంగణంలోని సిడిమాను ఉత్సవము వద్ద ఉన్న నాలుగు స్తంభాల మంటపం వద్దకు తీసుకోని వచ్చి అర్చకులు ప్రతిష్టాపన గావించారు. అదేవిధంగా సిడిమానుతో పాటు ఉత్సవ మూర్తికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, దేవాదాయ శాఖ ఈఓ నరసింహమూర్తిలు భక్తులు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. హేమావతి గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పురాతన ఆచారాలు, సాంప్రదాయాల ప్రకారం సిడిమాను ఎక్కి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. సిద్ధేశ్వరుని దర్శనానికి ప్రత్యేక భారికేట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని సిడిమాను ఎక్కి మొక్కుబడి తీర్చుకున్నారు. స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబుల ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు మౌళిక వసతులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మడకశిర సిఐ రాజకుమార్, అమరాపురం ఎస్ఐ జనార్ధన నాయుడు, ఎస్ఐ ముని ప్రతాప్‌ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ ఎంఎల్‌ఏ సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఏ సుధాకర్

**గుడిబండ, మార్చి 11 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని బూదిపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌ఏ సుధాకర్‌మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని కావున కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే గుడిబండ మండలంలో మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి, పర్యటిస్తారని ఆ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్‌నాగరాజు, బూదిపల్లి నాగభూషణం, కాంట్రాక్టర్ రంగనాథ్, జయరామిరెడ్డి, రుద్రముని, రామలింగప్ప, మాజీ ఎంపిటిసి నరసయ్య, జగదీష్, రంగస్వామి, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు చిరుధాన్యాలపై అవగాహన





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అగళి. మార్చి 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇరిగేపల్లి పంచాయితీలో పోషణ పక్వాడ గురించి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లీలావతితోపాటు మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పోషణ పక్వాడ గురించి వివరించారు. చిరుధాన్యాలు వాటి వల్ల కలిగే ఉపయోగాలు, పోషక విలువల గురించి వారికి అవగాహన కల్పించారు. 9వ తేది నుంచి 23వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుధారాణి, అనిత లక్ష్మి, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్ధేశ్వర స్వామి చిన్న రథోత్సవం



**అమరాపురం,మార్చి 11,ప్రభాతవార్త**

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ సిద్ధేశ్వర స్వామి చిన్న రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, ఈఓ నరసింహమూర్తి మరియు చిన్న రథోత్సవ ధర్మకర్త హులికుంట గ్రామానికి చెందిన శివ రామే గౌడ్‌లు తెలిపారు. చిన్న రథోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్న సందర్భంగా రథోత్సవాన్ని శివరామ్ గౌడ్ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. భక్తులు అత్యధిక సంఖ్యలో చిన్న రథోత్సవ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా.. అదరించండి



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం,మార్చి 11,ప్రభాతవార్త**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికలోకల పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రయారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల కోడ్ అమలు కాకున్న కూడా ప్రచారంలో మాత్రం వైసిపి పార్టీ, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలన్న ఆకాంక్షతో ఉన్న జగన్నాథ్ ప్రసాద్ కూడా అమరాపురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించాన జగన్నాథ్ ప్రసాద్ ఇటీవలే స్వచ్ఛంద పదవి విరమణ పొంది ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మడకశిర అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలన్నీ పార్టీలకతీతంగా ప్రజలకు అందించడమే నా ధ్యేయమని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతే సమాజానికి ప్రగతి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో భాగ్యరేఖ



సమావేశానికి హాజరైన సమాఖ్య అధ్యక్షులు,కోశాధికారులు

**పుట్టపర్తి రూరల్ మార్చి 11 ప్రభాతవార్త**

మహిళా సాధికారతే సమాజ ప్రగతికి దోహదపడుతుందని ఆర్డీవో భాగ్యరేఖ పెర్కొన్నారు. సోమవారం డిఆర్‌డిఏ కార్యలయంలో మహిళాదినోత్సవాన్ని జిల్లా మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భాగ్యరేఖ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలలో పోటీపడుతూ ఎన్నో విజయాలను సాధిస్తూ సమాజాభివృద్ధికి దోహదపడుతున్న విషయాలు చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో పోటీపడి విధులు నిర్వర్తిస్తుండడం రానున్న మహిళా ఉద్యోగులకు ఆదర్శం అన్నారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నతమైన స్థాయికి తీసుకురావాలని అందులో మహిళ పాత్ర కీలకమని సూచించారు. అనంతరం పిడి నరసయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 3.60లక్షల మంది మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారని, గతంతో పొలిస్తే నేటి వారిలో ఎంతో చైతన్యం వచ్చిందని తెలిపారు. తదుపరి సిరికల్చర్ జాయింట్ సెక్రెటరీ పద్మమ్మ, జిల్లావెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి నిర్మలజ్యోతి, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలకు సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 32 మండలాల నుండి మండల సమాఖ్య అధ్యక్షులు, కోశాధికారులు, డిఆర్‌డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న ప్రజలకు రక్షణగా నిలుస్తా..

- వైసీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మార్చి 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని న్యామద్దల గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎల్లవేళల, రక్షణగా నిలబడి అండగా ఉంటానని వైసీపీ సీని యర్ నాయకుడు రామకృష్ణారెడ్డి అన్నారు. న్యామద్దల గ్రామంలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను సోమవారం పరామర్శించి అంటూ ఉంటానని, ఆర్థిక సహాయం చేసి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపారు. గ్రామములోని, పార్థపల్లి మారుతి, భార్య ఆకస్మికంగా మృతి చెందడంతో, వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అలాగే, సొకలి ఆనంద్, కుమార్తె మృతి చెందగా వారి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తలారి సుబ్బరాయుడు కొడుకు మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గంగి రామాంజినమ్మ, భర్త మృతి చెందగా కుటుంబానికి పదివేలరూపాయలు ఆర్థిక సాయం అందించారు. మనిమడుగు సూర్యనారాయణ కుమారుడు మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గార్లదిన్నె ఆదెమ్మ, భర్త మృతి చెందగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం 10వేలు అందించారు. కమతం శ్రీనివాసులు మృతి చెందగా, వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే గ్రామంలోని వైశ్య కుటుంబానికి చెందిన ఏచూరి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. న్యామద్దల పంచాయితీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా తనకు సమాచారం అందిస్తే వారిని ఆదుకునేందుకు సిద్దంగా ఉంటానని ఇది నాకు మా ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి స్ఫూర్తి అని తెలియజేశారు.

## బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, మార్చి 3 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం పరిటాల సునీత ఆదేశాల మేరకు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్‌లో భాగంగా బిసి డిక్లరేషన్ రైతులకు ఏ విధంగా లబ్ది చేకూరుతుంది ఏ పథకాలు వస్తాయి. పథకాల గురించి ఈ రోజు రామగిరి మండలం కొడాపురం పంచాయితీ రెడ్డివారిపల్లి, చిన్న కొండాపురం గ్రామంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, రామ్మూర్తి నాయుడు మ ండల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపిపి పరందం యాదవ్, మాదాపురం శంకర గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామలింగ అంజన్‌రెడ్డి బొమ్మయ్య డిపోతున్న విజయ్‌కుమార్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గ్రామాల్లో విస్తృతంగా బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



కానుగుల కుంటలో బాబుషూరిటీలో పాల్గొన్న టిడిపి నాయకులు

రామగిరి మండలంలో పలు గ్రామాలలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలోని కానుగుల కుంట, కంచికుంట, చిన్నకొండాపురం, రెడ్డివారి పల్లి, ముత్యాలంపల్లి గ్రామాలలో వేరువేరుగా టిడిపి నాయకులు, బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై విస్తృత ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మూర్తినాయుడు, పరంధామయాదవ్, సుధాకర్, మాజీ సర్పంచు ముత్యాలు, మారుతీ ప్రసాద్, సుబ్బరాయుడు, పోతన్న, బొమ్మయ్య, శ్రీధర్‌నాయుడు, శివకుమార్, గుర్రం శీన, పేపర్‌శీన, ఎస్.ఆంజినేయులు, విశ్వనాథ్, తిరుపాలు, అక్కులప్ప, తిరుపాలప్ప, మల్లేష్ పాల్గొన్నారు.

## 14న ఆసరా, చేయూత గురించి ప్రత్యేక సమావేశం

**అగళి, మార్చి 11 ప్రభాతవార్త**

ఈ నెల 14వ తేది గురువారం 10:30 గంటలకు అగళి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో మహిళా సభ్యులకు ఆసరా కార్యక్రమం గురించి, చేయూత కార్యక్రమం గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీఎం సురేష్ తెలిపారు. ఆసరా అంటే మహిళా సంఘ సభ్యులు బ్యాంకుల్లో తీసుకున్న రుణమాఫి గురించి ఎంత డబ్బులు విడుదల అయ్యాయి. మహిళా సంఘసభ్యుల ఖాతాల్లోకి జమచేయడం గురించి తెలియజేస్తారు. చేయూత అంటే మహిళల ఆర్థిక స్వావలంభన కోసం 45 నుంచి 60 సంవత్సరాల మహిళలకు సంవత్సరానికి చేయూత కింద 18,750 రూపాయలను మహిళల ఖాతాల్లోకి జమచేయడం గురించి వివరిస్తారు. ఈ రెండు పథకాలను ముఖ్యమంత్రి ఇటీవల బటన్ నొక్కి మహిళ సంఘ సభ్యులకు డబ్బులను విడుదల చేశ్వారు.

## దేవాలయాల నిర్మాణం కొరకు విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, మార్చి 11 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని పలు దేవాలయాలకు సోమవారం దాదాపు 3 లక్షలు, 50 వేల రూపాయలు, తన సొంత వ్యయం ఆలయ నిర్మాణాల కొరకు విరాళంగా అందించారు. మండల పరిధిలోని, న్యామద్దల గ్రామంలో ఎస్సీ కాలనీలోని, నరసింహస్వామి దేవాలయానికి 1,16,000 ఒక లక్ష, పదహారు వేలు, రూపాయలు కృష్ణ మందిరం నిర్మాణం కొరకు 50వేలు రూపాయలు, రాజుల దేవాలయానికి 50వేల నూట పదహారు రూపాయలు, అలాగే చిన్న ప్పేట, గ్రామములోని పెద్దమ్మ, దేవాలయానికి 50వేల రూపాయలు, అలాగే చెన్నేకొత్తపల్లి కొల్హాపురమ్మ, దేవాలయానికి 40వేలు రూపాయలు, ఎర్రంపల్లి, ఆంజినేయస్వామి, దేవాలయానికి, పదివేల రూపాయలు, విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తాము ఎదురుకుంటున్నా సమస్యలను వైసీపీ నేత రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి, విరాళం అందించడానికి ముందుకు రావడం హర్షనీయమని ఆలయాల కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇలాంటి నాయకున్ని మాకు అందించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాలలో గాయిటర్ సర్వే



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ జ్యోత్స్న

**పుట్టపర్తి రూరల్ 11 ప్రభాతవార్త**

పుట్టపర్తి మండల పరిధిలోని ఎనుములపల్లి ప్రాథమిక పాఠశాలలో వైద్యాధికారులచే గాయిటర్ సర్వే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గాయిటర్ సర్వేలో భాగంగా డాక్టర్ జ్యోత్స్న అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అయోడిన్ ఉప్పును వాడవలెనని, అయోడిన్ లోపము వలన బుద్ధి మాంద్యము కలుగునని, అధిక బరువు కలగడం, జుట్టురాలడం మొదలగు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. 90మంది విద్యార్థులు, విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి, ఉప్పు మరియు మూత్ర నమూనాలు సేకరించి శ్రీసత్యసాయి జిల్లావైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యలయమునకు పంపడమైనది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, లలితకుమారి, హెడ్‌మాస్టర్ సునీత, ఉపాధ్యయులు, సూపర్‌వైజర్ చంద్రకళ, ఆరోగ్య కార్యకర్త పరిమళ, ఆశా కార్యకర్తలు శంకరమ్మ, రాధ పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు డుమ్మాకొట్టిన అధికారులు

**రామగిరి, మార్చి 11 ప్రభాతవార్త**



గ్రీవెన్స్‌లో పాల్గొన్న ఎంఈఓ

ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరం పరిష్కరించేందుకు ప్రతి సోమవారం గ్రీవెన్స్‌ను నిర్వహిస్తారు అయితే.. ఉన్నతాధికారులు గ్రీవెన్స్‌కు అధికారులు డుమ్మాకొట్టారు. ఉదయం 10 గంటలకే అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌కు హాజరు కావాల్సి ఉంది. అయితే 11 గంటలవుతున్న ఎంఈఓ ఒక్కరే ఉన్నారు. అధికారులు రాక పోవడానికి గలకారణాలు ఆరాతీయగా తహశీల్దార్, ఎంపిడిఓ సెలవుపై వెళ్లారు. మిగిలిన ఏ శాఖ అధికారి కూడా సమయానికి రాలేదు. గ్రీవెన్స్‌లో తమ సమస్యలను విన్నవించుకుందామని వచ్చిన ప్రజలకు అధికారులు లేకపోవడంతో వెనుతిరిగి వెళ్లారు. ప్రభుత్వం మాత్రం గ్రీవెన్స్‌ను పటిష్టంగా చేపట్టాలని అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలిస్తున్న ఇక్కడి అధికారులు మాత్రం పట్టించుకోలేదు.

## కేజీబీవీలో ప్రవేశమునకు దరఖాస్తు ఆహ్వానం

**అమరాపురం,మార్చి 11,ప్రభాతవార్త**

అమరాపురం కేజీబీవీ బాలికల పాఠశాల యందు 2024-25 సంవత్సరమునకు గాను 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశమునకు దరఖాస్తులను అన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ టి.శోభారాణి తెలిపారు. ఆసక్తి గల బాలికలు నేటి నుండి ఏప్రిల్ నెల 11వ తేది వరకు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. అదేవిధంగా 7,8,9వ తరగతుల్లో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అనాథలు, బడి బయట ఉన్న బాలికలు, బడి మానేసిన బాలికలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం, మైనార్టీ బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ఓటిఎస్ కింద 50 శాతం డిస్కౌంట్

- మేనేజర్ హరికిషోర్

**అగళి, మార్చి 11 ప్రభాతవార్త**

కర్ణాటక బ్యాంకు పరిధిలో ఆరేడు సంవత్సరాల క్రితం రైతులు బంగారం కుదువ పెట్టి రుణాలు తీసుకోవడం, క్రాప్ లోన్లు, ల్యాండ్ డెవలప్‌మెంట్‌లోన్స్ కిరాణా షాపులన ఇర్వాహణకు రుణాలను తీసుకున్న వారు ఐదారేళ్లుగా అసలు, వడ్డీ కట్టక మొండి బకాయిలుగా మిగిలి ఉన్నాయి. మొండి బకాయిలుగా మిగిలిన్న వారికి ఓటిఎస్ కింద కర్ణాటక బ్యాంకు 50 శాతం డిస్కౌంట్ ప్రకటించిందని మేనేజర్ హరికిషోర్ తెలిపారు. అందులో భాగంగా సోమవారం 50 మందికి ఓటిఎస్ కింద 50 శాతం తీసుకున్న రుణంలో డిస్కౌంట్‌ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంతో పాటు చీఫ్ మేనేజర్, రికవరీ ఆఫీసర్‌పాల్గొన్నట్లు తెలిపారు.

